## కథ

*(గత సంచిక తరువాయి)*

ఇక మా సంగతి. ఎటూ చెప్పలేని పరిస్థితి. ఒక రకమైన అయోమయం. "అప్పలరాజు చదువుకోలేదు. కొడుకుని చదివించాడు. సంస్కారం లేని కొడుకు కనుక తండ్రినే మోసం చెయ్యగలిగాడు. ఇదీ జరిగిన వాస్తవం." భరద్వాజ అభిప్రాయం.

ఈ రోజుల్లో పిల్లలు ఎంతో తెలివైన వాళ్లు. అంతే కాకుండా మనం చదివిన చదువులు వాళ్ల దృష్టిలో ఏ మాత్రం విలువ లేనివి. ప్రస్తుతపుచదువులు సాంకేతికంగా, వైజ్ఞానికంగానూ, వాళ్ల జీవితావసరాలకు ఉపయోగపడుతున్నాయి. అవసరాలు తీర్చుకోవటానికి మన పిల్లలు. హక్కుల గురించి మాట్లాడుతున్నారు. పెంపకాలు. చదువులు మన కనీసబాధ్యతలని తల్లిదండ్రులను నిలదీస్తున్నారు. ఈ రోజుల్లో చాలామంది ఇళ్లల్లో చెలరేగుతున్న ఘర్షణ. ఇది నేను చూస్తున్న వాస్తవం." రామకృష్ణ మాటల్ని అక్కడున్న వాళ్లలో చాలా మంది సమర్థించారు.

"నేను రిటైర్ అయిన ఆరునెలల వరకు మా ఇంట్లో నేనే కుటుంబానికి పెద్ద దిక్కు అని అభిమానించారు. మా వాళ్లూ గౌరవించారు. ఇప్పుడు కాలం మారిపోయింది. నిత్యావసరాల ఎంతో ఖరీదైపోయాయి. ఫలితంగా నన్ను పోషించటం అనవసరమైన ఖర్చు అనుకుంటున్నారు. ఇప్పుడు సందర్భం వచ్చిందని చెప్పాను." మాలో శర్మగారి అనుభవం. భరద్వాజ, శర్మగారి మాట విన్నాడు. ఏమీ మాట్లాడలేదు.

"మనిషికి వార్ధక్యం ఎప్పుడు మొదలవుతుంది?" రామకృష్ణ ప్రశ్న.

జవాబు కోసం మాలో అన్వేషణ.

"అనురాగాలు, అన్వేషణలు, మమత, మానవత్వం, వీటన్నింటి కలయిక జీవితం. ఈ జీవితం చుట్టూ ఆశలు, ఆశయాలు మనిషి అల్లుకుంటుంటాడు. దశల వారీగా జీవితం మారుతూ ఉంటుంది. రిటైర్ మెంట్‌తో వార్ధక్యదశ మొదలవుతుంది. మనసుని కుదురుగా ఉండనివ్వదు. ఈ స్థితిలో మనిషికి అనుక్షణం నిస్సహాయత కూడా వెంటాడుతూనే ఉంటుంది."

రామకృష్ణ మాటల్లో బ్రతుకు పుస్తకం పేజీలు తొంగి చూస్తున్నాయా? సంశయం.

"ఉద్యోగంలో ఉన్నంత కాలం జీవితం మీద పెత్తనం చలాయిస్తాడు మనిషి. ఉద్యోగం లోంచి విశ్రాంతి తీసుకునే సమయంలోనే జీవితం, మనిషి మీద పెత్తనం మొదలుపెడుతుంది. అంటే మరొకరి అధీనంలో ఉంటుంది."

రామకృష్ణ ప్రశ్నకు జవాబు చెప్పలేక పోయినా మేము అతని మాటల్ని అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం.

"కుటుంబంలో పెద్దవాగా తన వాళ్ల బాగోగులు చూడాలనే తాపత్రయం. ప్రతి విషయంలోనూ, వారి వెంట నీడలా అనుసరిస్తుంటాం." రామకృష్ణ మాట్లాడుతూ మధ్యలో ఆగి అందరి వైపూ చూశాడు.

మా అందరిలోనూ ఒకటే భావం, అతను కొత్త విషయమేదో చెప్పాలనుకుంటున్నాడు.

" 'ఉద్యోగం చేసినన్నాళ్లూ మీ మాటలే విన్నాం, ఆచరించాం. ఇప్పుడు ఉద్యోగంలో లేరు. ఏమీ పన్లేదా, ఒక చోట ఉండకుండా, ఏదో ఒకటి మాట్లాడుతూ, మమ్మల్నిలా వెంటాడి వేధించటంలో అర్థం? ఇంకా మీ మాటే వినాలా? స్వయంగా ఆలోచించుకోలేని చవటలం అనేగా? ఇలా ఇంట్లో అడుగడుగునా అడ్డం పడటం మానేయండి. ఆఫీసులోకెళ్లి మాకు వచ్చే పెన్షన్ డబ్బు ఫస్ట్ తారీఖుకల్లా తెచ్చిస్తే అది చాలు.' మన ఉనికినే నిలదీస్తున్నారు. ఎవరు? మనం కన్న అపురూపసంతానం. ఇవి మనింట్లో సన్నివేశాలు. వార్ధక్యం మనిషికీ, మనిషికీ మధ్య సామరస్యాన్నీ, సామీప్యాన్నీ ముక్కలు చేస్తుంది."

రామకృష్ణ మాటలు మా మీద చూపిస్తున్న ప్రభావం.

"నేను చెపుతున్న మాటల్లో నిజం ఉంది. కాదు... మన జీవితం ఉంది. అవునో కాదో మీరూ ఆలోచించండి" అంటూ రామకృష్ణ, మా వైపు చూశాడు.

"నిన్నటి వరకూ సహఉద్యోగులం. మనం రిటైరై వెళ్లిపోతున్న రోజు, వీడ్కోలు సభలో మన గురించి ఎంతో ఆదరంగా మాట్లాడతారు. ఉద్యోగంలో మనం చేసిన సేవలు మంచి జ్ఞాపకాలుగా ఉండిపోతాయంటారు. జ్ఞాపికలు అందచే



# ఆఖిరి మలుపు

కేశిరాజు ఫణిప్రసాద్

స్తారు."

'ఉద్యోగుల జీవితంలో జరుగుతున్న కథ'ను కళ్లకు కట్టినట్టుగా వివరిస్తున్నాడు.

"మనకి అవసరముండి, అతిముఖ్యమైన పనుండి మనం పని చేసిన ఆఫీసుకి వెడతాం. ఆఫీసులో మనకి కావాల్సిన పని చేసిపెట్టమని ఎంతో చనువుగా అడుగుతాం. 'అదేమిటండీ, మీరింతగా అడగాలా, తప్పకుండా, వెంటనే చేసి పెడతాను.' అన్న మాటని, మన మనసు స్నేహపూర్వకంగా నమ్ముతుంది."

కుండా చెప్పండి."

రామకృష్ణ మాటలని ప్రోత్సహిస్తూ చెప్పమన్నట్టుగా మేమందరం కూడా అడిగాం. "ప్రతీ కుటుంబంలోనూ జూన్ నెలలో ఉండే ఖర్చులు అదనంగా ఉంటాయి.

టికి నేను ఎదురుచూస్తున్న మనిషి వచ్చాడు. అతనికి నన్ను పరిచయం చేసుకుని, నేను వచ్చిన విషయం వివరంగా చెప్పాను. డబ్బు అవసరం వివరంగా అతనికి చెప్పాను. అతను నిల్చున్న నన్ను ఎగాదిగా చూశాడు. 'డబ్బుతో అవసరం ప్రతీ ఒక్కరికీ ఉంటుంది. వాళ్లలో మీరూ ఒకరు' అతని మాటల్లో నిర్లక్ష్యం. 'మీ ఫైలు ఎక్కడుందో వెతకాలి. అందుకు ఒక పూట పడుతుంది. అందులో ఏమిటి రాశారు, మీ బిల్లు ఎందుకు ఆగిపోయిందో ఇవన్నీ తెలుసుకోవాలి.

"రిటరైపోయినవాళ్లకు గౌరవం లేదా? వయసుకీ, పెద్దరికానికీ గుర్తింపు లేదా? నా ముందు సిగరెట్ కాల్చుకుంటూ నేనక్కడ అతని కోసం నిరీక్షిస్తున్నానన్న ఇంగితం లేని ప్రవర్తనే మనలో మనం ఘర్షణ పడే సంఘటనలు. ఇటువంటివెన్నో మన కళ్ల ముందు..." అంటున్న రామకృష్ణ మాటల మధ్యలో శర్మగారు "రామకృష్ణా, నేనొక మాట చెప్పాలని అనుకుంటున్నాను" అనగానే, "చెప్పండి. మీ మనసు విప్పి చెప్పండి శర్మగారూ, అసలు మీరందరూ కూడా మాట్లాడాలని నేనే అడుగుదామనుకుంటున్నాను. తప్పకుండా చెప్పండి."

రామకృష్ణ మధ్యలో నిట్టూర్చాడు. అతని నిట్టూర్పుకి అర్థమేమిటి? "ఒకటిరెండు రోజుల తరువాత మళ్లీ మన పని పూర్తయిందనుకుంటూ, మన స్నేహితుడి సీటు దగ్గర కెడతాం. మనని చూసి కూడా చూడనట్టుగా ఉంటూ ఎంతో అర్జెంటు పనులు ఉన్నట్టుగా ప్రవర్తిస్తాడు. మనల్ని కనీసం కూర్చోమని కూడా అనడు. అయినా మనం పని చేసిన ఆఫీసులో మనకి మొహమాటం ఎందుకన్నట్టుగా మనమే కుర్చీలో కూర్చుంటాం. అలా మనం కూర్చుని ఉంటాం. మరో కొలీగ్‌తో కేంటీన్‌కెళ్లి కాఫీ తాగి కబుర్లు చెప్పుకుని తిరిగి సీటుకొచ్చి కూర్చుని సిగరెట్ వెలిగిస్తాడు. అంతే... మన మనస్సు చివుక్కుమంటుంది. ఎందుకు? అతను ఒకప్పుడు మనకి సబార్డినేట్. అంటే మన కింద ఉద్యోగి. కానీ, ప్రస్తుతం అవసరం మనది."

'ఎన్నో ఆఫీసుల్లో ఇలాంటివి జరుగుతూంటాయి.' వింటున్న మాలో ఒకటే భావం.

"రిటరైపోయినవాళ్లకు గౌరవం లేదా? వయసుకీ, పెద్దరికానికీ గుర్తింపు లేదా? నా ముందు సిగరెట్ కాల్చుకుంటూ నేనక్కడ అతని కోసం నిరీక్షిస్తున్నానన్న ఇంగితం లేని ప్రవర్తనే మనలో మనం ఘర్షణ పడే సంఘటనలు. ఇటువంటివెన్నో మన కళ్ల ముందు..." అంటున్న రామకృష్ణ మాటల మధ్యలో శర్మగారు "రామకృష్ణా, నేనొక మాట చెప్పాలని అనుకుంటున్నాను" అనగానే, "చెప్పండి. మీ మనసు విప్పి చెప్పండి శర్మగారూ, అసలు మీరందరూ కూడా మాట్లాడాలని నేనే అడుగుదామనుకుంటున్నాను. తప్ప

స్కూళ్లు తెరిచే రోజులు. పిల్లలకు పుస్తకాలు, స్కూలు యూనిఫాం, ఫీజులు, ఒకదానికొకటి ముడిపడి ఉంటాయి. ఏది కాదనుకోలేని పరిస్థితిలో మా అబ్బాయి జీతం డబ్బు సరిపోక ఎంతో ఇబ్బంది పడుతున్నాడు. ఆఫీసుకెళ్లేటప్పుడూ, ఇంటికొచ్చిన తరువాతా, మా కోడలు వీటి గురించే చెబుతూ ఉండేది. 'ఎంతసేపూ డబ్బు డబ్బు అంటూ ఒకటే గోల! నన్ను చంపేస్తున్నారు!' మా అబ్బాయి కోపం ఆపుకోలేకపోతున్నాడు. ఇవన్నీ చూస్తూ తండ్రిగా ఊరుకోలేకపోతున్నాను.

"రాత్రి నిద్రపోకుండా ఆలోచిస్తుంటే నాలో ఒక జ్ఞాపకం. పొద్దుటే నిద్ర లేచి, త్వరగా తెమిలి బ్యాంకుకు వెళ్లాను. అకౌంటులో పెన్షన్ డబ్బు జమ కాలేదు. మూడు నెలలుగా రావాల్సిన డబ్బు. ఎందుకు రావడం లేదో కారణం తెలియటం లేదు. ఓపిక పోయింది. పెన్షన్ ఆఫీసుకెళ్లాను మధ్యాహ్నం ఒంటి గంట. లంచ్ అవరు. ఆకలి, నీరసంతో తూలిపోతున్నాను.

"మరుక్షణం ఇంట్లో పరిస్థితి కళ్ల ముందు కదిలింది. పట్టుదలగా పెన్షన్ ఆఫీసులోనే కూర్చున్నాను. మరి కాస్సేప

అందుకు టైము కావాలి' అంటున్న అతని మాట మధ్యలోనే 'ఎంత టైము పడుతుంది?' నాలో ఆరాటం, చెప్పలేను. 'ఒక నెల, కాకపోతే మరో మూడు నెలలు...' అసందర్భంగా వాగుతున్నాడు. ఓర్చుకున్నాను. 'బాబూ పెద్దవాడిని. దయచేసి నా పని పూర్తిచేసిపెట్టు' అన్న నన్ను, 'ఏమిటి చేసేది? మీ ముసలాళ్లతో పడలేకపోతున్నాం. పట్టుకొని ప్రాణాలు తోడేస్తున్నారు, వెళ్లండి!' చీదరించుకున్నాడు. చురుక్కుమంది నాకు.

"పెన్షన్ ఆఫీసరుని కలిశాను. విషయం చెప్పబోయాను. 'దయచేసి కూర్చుని చెప్పండి' అనగానే కుర్చీలో కూర్చుని నాకు జరిగిన అనుభవం చెప్పాను. ఎంతో ఓపికగా విన్నాడు. నా వివరాలు మొత్తం తను ప్రత్యేకంగా రాసుకున్నాడు. 'రెండు రోజుల తరువాత బ్యాంక్‌లో మీ డబ్బు తీసుకోండి' అన్నాడు. అతని ప్రవర్తన, మాట తీరు ముచ్చటగా ఉన్నాయి. తృప్తిగా, సంతోషంగా ఇంటికెళ్లిపోయాను.

"సాయంకాలం అబ్బాయి ఆఫీసు నుంచొచ్చాడు. 'ఒరేయ్, అబ్బాయ్ ఇవ్వాళ....' 'అన్ని విషయాలూ నాకు తెలుసు. తమరు పెన్షన్ ఆఫీసర్‌ని కలిశారు. ఆయనికి కంప్లెయింట్ ఇచ్చారు. మీ విషయంలో క్లర్కు మీద సీరియస్ యాక్షన్ తీసుకున్నారు. చాలా? మీ మనసు చల్లబడిందిగా! ఆ క్లర్కు నా చిన్ననాటి స్నేహితుడు. మీకొచ్చే డబ్బు వాళ్లేమైనా తినేస్తారా, మీ ముసలాళ్లందరూ రోజుకొక కంప్లెయింట్ ఇస్తే పాపం మా ఫ్రెండ్ ఉద్యోగం ఏమైపోవాలి? అసలు డబ్బుతో అంత అత్యవసరం మీకే

మెచ్చింది? డబ్బులివ్వకపోతే ఇంట్లో మీకు అన్నం పెట్టమన్నామా? మీ ప్రవర్తనతో ఉద్యోగంలో ఉన్నన్నాళ్లూ తోటి ఉద్యోగులను ముప్పతిప్పలు పెట్టారు. ఇప్పుడు కూడా ఎవరి ఉద్యోగాలు వాళ్లని చేసుకోనివ్వరా? ఇంకా మీకు బుద్ధి రాలేదా?' తండ్రినని కూడా చూడకుండా నా కన్నకొడుకు అన్న మాటలు. మా వాడు చిన్నప్పుడు 'నాన్న మాకు డబ్బు మీరివ్వకపోతే మరి ఎవరిస్తారు?' అన్నవాడు. నన్ను బతిమాలి మరీ అడిగితీసుకున్నవాడు. అలాంటి వాడిప్పుడు..." శర్మగారి కళ్లలో నీళ్లు.

"ఇటువంటి స్వభావం ఉన్న కొడుకున్నందుకు మీతోపాటు మేము కూడా బాధపడుతున్నాం." భరద్వాజ శర్మగారిని ఓదారుస్తున్నాడు కాని ఈ ఓదార్పు ఆ తండ్రికి ఊరట కలిగిస్తుందా? మాలో ఎవరికి నమ్మకం లేదు.

అదే క్షణంలో రామకృష్ణ మా వైపు చూశాడు. అతని చూపుల్లోని భావాలకు అర్థం? "జీవితాన్ని ప్రేమించాలి. మనం జీవితాన్ని ప్రేమించటం నేర్చుకోవాలి." రామకృష్ణ మాటల్లో ఏదో జీవితసత్యం ధ్వనిస్తోంది.

"అంటే మనం ఇంతవరకూ జీవితమంటే అనిష్టంగానే గడిపామా?" భరద్వాజ ప్రశ్న.



రామకృష్ణ మా అందరిని చూస్తూ మాట్లాడటం మొదలెట్టాడు. "తల్లిదండ్రుల పెంపకంలో చిన్నతనం గడిచిపోయింది. పెద్దవాళ్లమయ్యాక మనం కన్నవాళ్ల విషయం పట్టించుకుంటూ, బాధ్యతల నిర్వహణలో, వాళ్లకి చక్కటి జీవితం ఇవ్వాలనే తాపత్రయంలో గడిచిపోయింది. ఇక మన గురించి మనం పట్టించుకున్నదెప్పుడు?"

"మనం శ్రమించి వాళ్లకి బ్రతుకునిచ్చాం తనుకనే ప్రస్తుతం మన బ్రతుకులు అస్తవ్యస్తమైపోయాయి." శర్మగారు అనుభవపూర్వకంగా మాట్లాడారు.

"ప్రస్తుతం మనల్ని మనమే పోషించుకునే పరిస్థితికి మనం సిద్ధపడాలి" నిర్ణయాత్మకంగా మాట్లాడాడు రామకృష్ణ.

"కశింకోట రైల్వే స్టేషన్‌కి కొంచెం దూరంలో, అప్పుడెప్పుడో కొనుకున్న నా స్థలం ఉంది. ఆ స్థలంలో ముందు ఒక పాకలో చిన్న స్టేషనరీ కొట్టు పెడతాను. అందుకు పెట్టుబడిగా కొంత డబ్బు కూడా సిద్ధం చేశాను. మనలో రిటైర్ అయినవాళ్లున్నారు. ఆ షాపు బాధ్యతలు వాళ్లు చూసుకుంటారు" అని రామకృష్ణ మాటల మధ్యలో, "మన కాలేజీకి స్టేషనరీ షాపు లేని లోటు తీరిపోతుంది" భరద్వాజ కల్పించుకుని మాట్లాడాడు.

"నేను, నువ్వామాట అనాలనే ఇలా ఆలోచించాను, ఎంతైనా కమిటీ మెంబర్‌ని కదా!" రామకృష్ణ మాటల్లో చురక. "ముందు మనిషిగా అవునంటున్నాను. కమిటీ మెంబరుగా వ్రాతపూర్వకంగా వెంటనే ఇస్తాను."

ఎంతో ఉత్సాహంగా ఉన్నాడు భరద్వాజ.

"ప్రతీ మనిషిలోనూ అంతర్లీనంగా ఏదో ఒక కళ ఉంటుంది. అదృష్టంలేక, అవకాశం రాక ఆ కళకు గుర్తింపు ఉండదు. స్టేషనరీ షాపుకి కావాల్సిన చిన్న, పెద్ద వస్తువులు మనలో ఎవరైనా చేసి అమ్మొచ్చు. కళకు రాణింపూ ఉంటుంది. ఆదాయం కూడా వస్తుంది." కళలకూ, కళాకారులకూ వయసుతో నిమిత్తం లేదన్న నిజం స్పష్టం చేశాడు.

"రామకృష్ణా, నీలో ఉన్న పెద్ద మనసుకి కృతజ్ఞతలు చెప్పడానికి మాటలు లేవు." శర్మగారు అన్న మాటలు, మా అందరి మనసునీ వ్యక్తం చేస్తున్నాయి.

"అంతే కాదు, మరో ముఖ్యవిషయం. ఇదివరకు మల్లే ఒక క్యాంటీన్ ఉండాలి. అప్పలరాజుదే ఆ క్యాంటీన్. అందరికి అందుబాటులో ఉండేటట్టుగా, కాఫీ, టిఫిన్లతో, భోజనాలు కూడా ఉంటాయి. ఇందుకు కావలసింది డబ్బు. మొదట్లో నేను అనుకున్నట్టుగా డబ్బు ఏర్పాటు చేసుకుని వచ్చాను. నాతో పాటే మీరందరు కూడా ఎంత వీలైతే అంత నెలనెలా డబ్బు సమకూర్చండి. ఇవన్నీ రిటైరైపోయినవాళ్లకి కనుక క్యాంటీన్ బాధ్యతలు వాళ్లే చూసుకుంటారు. ఖర్చులు పోగా మిగిలిన ఆదాయం, వీళ్లందరికీ జీతాలు ఇవ్వటానికి కేటాయిద్దాం." రామకృష్ణ చెప్పటం పూర్తి చేసి అందరినీ చూశాడు.

"వార్ధక్యం తలచుకుని కుమిలిపోవటం తప్ప ఇంతవరకూ మేము చేతకాని వాళ్లలా ఉంటున్నాం. కాలంతో ముడిపడిన వార్ధక్యం గురించి ముందే ఆలోచించి, అందరికీ ఉపకారం చేస్తున్న నిన్ను పొగడటం మాకిష్టం లేదు" అంటున్న ముకుందంగారిని వారించాడు.

"నేను చెప్పేది పూర్తి కానివ్వండి. ఇవన్నీ మనందరం కలిసి మన కోసం చేసుకుంటున్నాం. అందుకే శాయశక్తులా సమష్టిగా కృషి చేద్దాం" అన్న రామకృష్ణతో, అందరూ చేతులు కలిపారు.

"మనం మరో విషయం కూడా ఆలోచించాలి. అందరూ కలిసి పనిచేయాలి. అందరూ కలిసి ఒక చోటే ఒకటిగా ఉండాలి" భరద్వాజ సలహా.

"నీ వుద్దేశం మంచిదే ఏం చేస్తే బాగుంటుందో నీవే చెప్పు." రామకృష్ణ మాటలకు, భరద్వాజ కొన్ని క్షణాలు మాట్లాడలేదు. "మన కాలేజీకి దగ్గరగా

"వార్ధక్యం తలచుకుని కుమిలిపోవటం తప్ప ఇంతవరకూ మేము చేతకాని వాళ్లలా ఉంటున్నాం. కాలంతో ముడిపడిన వార్ధక్యం గురించి ముందే ఆలోచించి, అందరికీ ఉపకారం చేస్తున్న నిన్ను పొగడటం మాకిష్టం లేదు" అంటున్న ముకుందం గారిని వారించాడు.

"నేను చెప్పేది పూర్తి కానివ్వండి. ఇవన్నీ మనందరం కలిసి మన కోసం చేసుకుంటున్నాం. అందుకే శాయశక్తులా సమష్టిగా కృషి చేద్దాం" అన్న రామకృష్ణతో, అందరూ చేతులు కలిపారు.

ఒక చిన్న స్థలం ఎప్పుడో కొనుకున్నాను. రిటైర్ అయిపోయినవాళ్లకు అక్కడ కాటేజ్ కట్టిస్తాను. ఇదే నేననుకుంటున్నది." భరద్వాజ మనస్ఫూర్తిగా అన్నాడు.

"నువ్వనుకుంటున్నది బాగానే ఉంది. ఊరికే కూర్చుంటూ ఉంటే కూడా వార్ధక్యం అనారోగ్యాన్నీ తెచ్చిపెడుతుంది. కాటేజ్ వెనుకా, ముందూ స్థలం వదిలిపెట్టు. కూరగాయల పాదులు, పూలమొక్కలు పెంచటానికి వీలవుతుంది" సమయస్ఫూర్తిగా మాట్లాడాడు రామకృష్ణ.

"వ్యవసాయం తెలిసినవాళ్లం. కష్టపడి మరీ కూరగాయలు పండిస్తాం, పూలు పూయిస్తాం."

"చూశారా? మీలో ఇన్ని ఆలోచనలు ఉన్నాయనీ, ఆచరణలో పెట్టే శక్తి ఉందనీ ఇన్నాళ్లూ తెలుసుకోకుండా మిమ్మల్ని మీరే బాధ పెట్టుకుంటున్నారు."

"ఎదుటివాళ్ల మనసులో ఉన్నవి వాళ్ల చేతనే చెప్పించాడు" అభినందిస్తూ అనుకున్నాము. కన్నీళ్లు ఆగని కన్నీళ్ళు!

అప్పలరాజు కళ్లలో కన్నీళ్లు. "అప్పలరాజూ, ఏమైంది, ఎందుకు అంత బాధపడుతున్నావు?" ఆత్రంగా అడుగుతూ దగ్గరకెళ్లాడు భరద్వాజ.

"అవును ఈ సమయంలో అప్పలరాజు కళ్లలో నీళ్లెందుకు?" వెంటనే రామకృష్ణ దగ్గరగా తీసుకున్నాడు అప్పలరాజుని. రామకృష్ణని చుట్టేస్తూ గట్టిగా ఏడ్చేశాడు అప్పలరాజు. ఆర్ద్రంగా ఉంది పిలుపు.

మెల్లిగా తలెత్తి చూశాడు అప్పలరాజు. జేబులో నుంచి కర్చీఫ్ తీసి అతని కళ్లని సున్నితంగా తుడిచాడు. కొద్ది క్షణాల్లో తెప్పరిల్లి రామకృష్ణని చూశాడు. "ఎంతో గారాబంగా గోరుముద్దలు తినిపించి మరీ పెంచాను, నా కొడుకును. కాని ఏమిటి నాకు మిగిలింది?" అంటున్న అప్పలరాజుని చూపులతోనే ఓదార్చాడు.

"నువ్వు కని పెంచినవాడే నీ కొడుకనుకుంటూ దూరంగా ఉంటున్నవాడి గురించి బాధపడకు. నీ చేతి అన్నం తినాలని నీకు దగ్గరైనవాళ్లందరూ, నీ చుట్టూ

"జీవితంలో ఆఖరి మలుపు వార్ధక్యం. అటువంటి వార్ధక్యంలో కూడా మనల్ని పోషించుకోగల శక్తిసామర్థ్యాలతో బ్రతుకగలం. తోటి వారినీ బ్రతికించగలం-అని నిరూపించు కోడానికి, మనకు అనుకో కుండా వచ్చిన మంచి అవకాశం. ఈ అవకాశం జారిపోకుండా కాపాడుకోమనే నేను చెప్పదలచుకున్నది. అపార్థాలు వద్దు. ఒకరిపై ఒకరికి అవగాహన కావాలి."

వున్నవాళ్లందరూ నీ వాళ్లే. నువ్వు కోరుకునేవాళ్ల కంటే, నిన్ను కోరుకున్నవాళ్లం, మా గురించి పట్టించుకో."

రామకృష్ణ మాటలు సాధారణమైనవి కావు. జీవితానికి హితవు కోరుకుంటున్న నిజాలు.

"కన్నపిల్లలు ఎలాంటివారైనా, వాళ్ల ప్రవర్తన తల్లిదండ్రులను ఎంత బాధించినా, ప్రేమించే హృదయం అనుక్షణం బాధపడుతూనే ఉంటుందే తప్ప, అరక్షణమైనా వాళ్లని మరిచిపోలేదు. ఎన్ని మాటలు చెప్పినా ఓదార్పు పొందదు. ఇది సాధ్యం కానిది!" ముకుందంగారు మాట మార్చారు. హఠాత్తుగా ఆయనలా మాట్లాడటం, అనుచితం. పైగా అసందర్భంగా కూడా అనిపించింది అక్కడున్న వాళ్లందరికీ. సభ్యత మమ్మల్నెవరినీ మాట్లాడవద్దని హెచ్చరిస్తోంది.

"మన ఆలోచనలు ఎప్పుడూ సరైనవని అనుకోవటంలో స్వార్థం ఉంది. అంతే కాదు, మనసులో సంకుచితానికి ఇలా ఆలోచిం చటం పరాకాష్ఠ!" ఎంతో తీవ్రంగా స్పందించాడు రామకృష్ణ.

"మనం కన్నవాళ్ల విషయంలో బాధ్యతలు నిర్వహించటం కోసం ఎంతో తాపత్రయపడ్డాం. మనల్ని కన్నవాళ్లని కష్టపెట్టామో, సంతోషపెట్టామో మనకే తెలియని స్థితిలో మనమూ ఉండి వుంటా మని కూడా పరిశీలించుకోవాలి."

రామకృష్ణ జీవితం తాలూకు అనుభవాల పేజీలను వెనక్కి తిప్పుతున్నాడు.

"అంటే నేనన్న మాటల్లో నిజం లేదనేగా, ఈ మాటల అర్థం?" ఆవేశంతో అంటున్న ముకుందంగారిని, "ప్లీజ్, మీరు పెద్దవారు, ఓర్పుతో వ్యవహరించాలి" శర్మగారు కల్పించుకున్నారు.

"మన పిల్లలు పెద్దవాళ్లయ్యారు. వాళ్లు కన్నపిల్లలూ ఎదుగు తున్నారు. కన్నపిల్లల పురోగతి కోసం తల్లిదండ్రులు పడే ఆరాటం అంచనాల కందనిది. మనిషి జీవితంలో ఎన్నో మలుపు లుంటాయి. మలుపుల వల్ల మార్పు లొస్తాయి. మారుతున్న స్వభావాల్లో అర్థాలుం టాయి, అపార్థాలుంటాయి. అందుకని...."

"అందుకనో ఎందుకనో అని ఆలోచించటం నాకు వీలుపడదు, నా వల్ల కాదు!" ముకుందం మరోసారి ఆగ్రహాన్ని వ్యక్తం చేశాడు.

"అవును, నేను చెబుతున్నది కూడా అదే!" అన్న రామకృష్ణని చూస్తూ ఉండిపోయాడు.

"జీవితంలో ఆఖరి మలుపు వార్ధక్యం. అటువంటి వార్ధక్యంలో కూడా మనల్ని పోషించుకోగల శక్తిసామర్థ్యాలతో బ్రతుకగలం. తోటి వారినీ బ్రతికించగలం-అని నిరూపించు కోడానికి, మనకు అనుకో కుండా వచ్చిన మంచి అవకాశం. ఈ అవకాశం జారిపోకుండా కాపాడుకోమనే నేను చెప్పదలచుకున్నది. అపార్థాలు వద్దు. ఒకరిపై ఒకరికి అవగాహన కావాలి."

రామకృష్ణ మనుషుల్నీ మనసులనీ తేజోమయం చేస్తున్నాడు. "మనం ఆఖరి మలుపులో ఉన్నా, జీవితాన్ని కన్నీటితో తడవనివ్వం. సృజనాత్మకంగా పనిచేస్తూ మనలోని కళలతో మన జీవితాల్ని కళకళలాడిద్దాం." అందరినీ ఒప్పించాడు, మెప్పించాడు.

అనుభవాల్లో ఆలోచనలుంటాయి. అవి జీవితాలను వెలిగిస్తాయి.